110. ఖుల్-ఇన్నమా-అన-బష-రుమ్-మిస్-లుకుమ్ యూహా-ఇలయ్యా-అన్నమా-ఇలా-హుకుమ్-ఇలాహున్-వాహి-దున్-ఫమన్-కాన-యర్జూ-లిఖాఅ-రబ్బిహీ-ఫల్-యత్-మల్-తేమలన్-సాలిహన్-వలా-యుష్‌రిక్-బి-ఇబా-దతి-రబ్బిహీ-అహదా.

**సూరయె మర్యమ్ మక్కీ, రుకూ-6, ఆయతె-89**

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

1. కాఫ్-హా-యా-ఏన్-సాద్. 2. జిక్‌రు-రహ్-మతి-రబ్బిక-అబ్దహూ-జక-రియ్యా. 3. ఇజ్-నాదా-రబ్బహూ-నిదా-అన్-ఖఫియ్యా. 4. ఖాల-రబ్బి-ఇన్నీవహనల్-అజ్‌ము-మిన్నీ-వష-తఅ-లర్-రాసు-షైబన్‌వలమ్-అకుమ్-బి-దుఆ-ఇక-రబ్బి-షఖీయ్యా. 5. వ-ఇన్నీ-ఖిఫ్-తుల్-మవా-లియ-మిన్-వరాఈ-వ-కానతిమ్-రఅతీ-ఆఖీ-రన్-ఫ-హబ్‌లీ-మిల్-లదున్‌క-వలియ్యా. 6. యరి-సునీ-వ-యరిసు-మిన్-ఆలి-యఅ్-ఖూబ-వజ్-అల్‌హు-రబ్బి-రజియ్యా. 7. యాజక-రియ్యా-ఇన్నా-నుబష్-షిరుక-బి-గులా-మినిస్-ముహూ-యహ్‌యా-లమ్-నజ్-అల్-లహూ-మిన్-ఖబ్లు-సమియ్యా. 8. ఖాల-రబ్బి-అన్నా-యకూను-లీ-గులా-మున్-వ-కానతిమ్-రఅతీ-ఆఖిరన్-వ-ఖద్-బలగ్‌తు-మినల్-కిబరి-ఇతియ్యా. 9. ఖాల-కజా-లిక-ఖాల-రబ్బుక-హువ-అలయ్య-హయ్యి-నున్-వఖద్-ఖలఖ్-తుక-మిన్-ఖబ్లు-వలమ్-తకు-షైఆ. 10. ఖాల-రబ్బిజ్-అల్-లీ-ఆయతన్-ఖాల-ఆయతుక-అల్లా-తుకల్లి-మన్నాస-సలాస-లయాలిన్-సవియ్యా. 11. ఫ-ఖరజ-అలా-ఖౌమిహీ-మినల్-మిహ్-రాబి-ఫఔహా-ఇలై-హిమ్-అన్-సబ్బిహూ-బుక్‌రతన్-వ-అషియ్యా.

قال الم ١٦ ٣٠٦ مريم ١٩

قل انما انا بشر مثلكم يوحى الي انما الهكم اله واحد فمن كان
يرجوا لقاء ربه فليعمل عملا صالحا ولا يشرك بعبادة ربه احدا ﴿١١٠﴾
سورة مريم مكية وهي ثمان وتسعون اية وست ركوعات
بسم الله الرحمن الرحيم
كهيعص ﴿١﴾ ذكر رحمت ربك عبده زكريا ﴿٢﴾ اذ نادى ربه
نداء خفيا ﴿٣﴾ قال رب اني وهن العظم مني واشتعل الراس
شيبا ولم اكن بدعائك رب شقيا ﴿٤﴾ واني خفت الموالي من
وراءي وكانت امراتي عاقرا فهب لي من لدنك وليا ﴿٥﴾ يرثني
ويرث من ال يعقوب واجعله رب رضيا ﴿٦﴾ يزكريا انا نبشرك
بغلم اسمه يحيى لم نجعل له من قبل سميا ﴿٧﴾ قال رب انى
يكون لي غلم وكانت امراتي عاقرا وقد بلغت من الكبر
عتيا ﴿٨﴾ قال كذلك قال ربك هو علي هين وقد خلقتك
من قبل ولم تك شيئا ﴿٩﴾ قال رب اجعل لي اية قال
ايتك الا تكلم الناس ثلث ليال سويا ﴿١٠﴾ فخرج على قومه
من المحراب فاوحى اليهم ان سبحوا بكرة وعشيا ﴿١١﴾

منزل ٤

110. నేనును మీ వంటి ఒక మానవుఁడను. మీ పూజ్యుఁడగు దేవుఁడు ఒకఁడే అని నా యొద్దకు సందేశము వచ్చుచున్నది. కావున ఎవనికి తన ప్రభువును చేరఁగలము అని ఆశ గలదో అతఁడు సత్కార్యములు చేయవలెను. తన ప్రభువు యొక్క పూజలో నెవ్వనిఁగూడ సాటిగఁజేయఁగూడదు అని ఓ ప్రవక్తా! పలుకుము.

సూరయె మర్యమ్ మక్కీ 98 వాక్యములు

అమిత దయాళువును ప్రేమించువాఁడు నగు అల్లాఃపేర

1. కాఫ్-హా-యా-ఐన్-సాద్. దీని యర్థము దేవునికే యెఱుక. అయిన కొందఱు వీని యర్థమిట్లు చేసియున్నారు. కాఫ్-దేవుఁడు తన సృష్టికి చాలును. హా-అతఁడు సన్మార్గము చూపువాఁడు. యా-ఆతని యనుగ్రహ హస్తము అందఱిపై నున్నది. ఐన్-అతఁడు సర్వము తెలిసిన యాతఁడు. సాద్-అతఁడు ఆడిన మాట తప్పఁడు. 2. ఇది నీ ప్రభువు తన భక్తుఁడగు జకరియ్యాను అనుగ్రహించిన విషయము. 3. ఆతఁడు తన ప్రభువును రహస్యముగ పిలిచినప్పుడు (అనుగ్రహించినది.) 4. ఓ నా ప్రభువా! నా యెముకలు బలహీనములైనవి. నా తలవెండ్రుకలు ముసలి తనముచే తెల్లపాటినవి. ఓ నా ప్రభువా! నేను నిన్ను ప్రార్థించియెన్నఁడును నిష్ఫలుఁడను కాలేదు. 5:6 నా పిమ్మట నా దాయాదుల వలన నాకు భయము గలుగుచున్నది. నా భార్య గొడ్రాలు. కావున నా వారసత్వమును, యాఖూబు సంతతివారి వారసత్వమును పొందునట్టి ఒక వారసుని నీ నుండి అనుగ్రహింపుము. ఆతనిని నీకు ఇష్టునిఁగఁ జేయుము. అని జకరియ్యా విన్నవించెను. 7. ఓ జకరియ్యా! యహ్యా అను పేరు గల పుత్రుఁడు నీకుఁ గలుగు నను సంతోషవార్త నీకు వినిపించు చున్నాము. ఆతనికి ముందు ఇట్టి పేరుగలవానిఁగ నెవ్వనిని జేయలేదు (అని సందేశము పంపితిమి). 8. "ఓ నా ప్రభువా! నా కెట్లు పుత్రుఁడు గలుగును. నా భార్య గొడ్రాలు. నేను వయస్సు చెల్లిన ముసలివాఁడను" అని జకరీయా పలికెను. 9. "ఇటులే అగును. అది నాకు సులువు. ముందు నీవేమియు లేకుండినపుడు నేను నిన్ను పుట్టించితిని" అని ప్రభువు సెలవిచ్చెను. 10. ఓ నా ప్రభువా! నా కొఱకు ఏదైన గుర్తు నియమింపుము అని జకరియ్యా పలికెను. నీవు బాగుగ నుండియు మూఁడు రాత్రులవఱకు ప్రజలతో సృష్టించెను. 25. ఖర్జూరపు చెట్టు మొదలు పట్టి విదలింపుము. తాజా ఖర్జూరపు పండు నీపై పడును.

12. యా-యహ్‌యా-ఖుజీల్-కితాబ-బి-ఖువ్వతిన్-వ-ఆతైనా-హుల్-హుక్మ-సేబియ్యా. 13. వ-హేనా-నమ్-మిల్-లదున్నా-వ-జకాతన్. వ-కాన-తఖీయ్యా. 14. వబర్రమ్-బి-వాలి-దైహి-వలమ్-యకున్-జబ్బారన్-అసియ్యా. 15. వ-సలామున్-అలైహి-యౌమ-వులిద-వ-యౌమ-యమూతు-వ-యౌమ-యుబ్-అసు-హేయ్యా. 16. వజ్-కుర్-ఫిల్-కితాబి-మర్యమ-ఇజిన్-తబ-జత్-మిన్-అహ్-లిహా-మకానన్-షర్-ఖీయ్యా. 17. ఫత్-తఖ-జత్. మిన్-దూనిహిమ్-హిజా-బన్-ఫ-అర్-సల్నా-ఇలైహా-రూహనా-ఫత-మస్సల-లహా-బష-రన్-సవియ్యా. 18. ఖాలత్-ఇన్నీ-అఊజు-బిర్-రహ్-మాని-మిన్‌క-ఇన్-కున్త-తఖీయ్యా. 19. ఖాల-ఇన్నమా-అనా-రసూలు-రబ్బికి-లి-అహబ-లకి-గులామన్-జకియ్యా. 20. ఖాలత్-అన్నా-యకూను-లీ-గులామున్-వలమ్-యమ్-సస్‌నీ-బషరున్-వలమ్-అకు-బగియ్యా. 21. ఖాల-కజాలికి-ఖాల-రబ్బుకి-హువ-అలయ్య-హేయ్యినున్-వ-లి-నజ్-అలహూ-ఆయతల్-లిన్నాసి-వ-రహ్-మతమ్-మిన్నావకాన-అమ్-రమ్-మఖ్-జియ్యా. 22. ఫ-హమ-లత్‌హు-ఫన్-తబ-జత్-బిహీ-మకానన్-ఖసీయ్యా. 23. ఫ-అజా-అహల్-మఖాజు-ఇలా-జిజ్-ఇన్-నఖ్‌లతి-ఖాలత్-యాలై-తనీ-మిత్తు-ఖబ్ల-హాజా-వ-కున్తు-నస్-యమ్-మన్-సియ్యా. 24. ఫ-నాదాహా-మిన్-తహ్-తిహా-అల్లా-తహ్-జనీ-ఖద్-జఅల-రబ్బుకి-తహ్-తకి-సరియ్యా. 25. వ-హుజ్-జీ-ఇలైకి-బి-జిజ్-ఇన్-నఖ్-లతి-తుసా-ఖిత్-అలైకి-రుతబన్-జనియ్యా.

قال الم ١٦ ٣٠٧ مريم ١٩

يٰيَحْيٰى خُذِ الْكِتٰبَ بِقُوَّةٍ ۗ وَاٰتَيْنٰهُ الْحُكْمَ صَبِيًّا ﴿۱۲﴾ وَّحَنَانًا
مِّنْ لَّدُنَّا وَزَكٰوةً ۗ وَكَانَ تَقِيًّا ﴿۱۳﴾ وَّبَرًّا بِوَالِدَيْهِ وَلَمْ يَكُنْ
جَبَّارًا عَصِيًّا ﴿۱۴﴾ وَسَلٰمٌ عَلَيْهِ يَوْمَ وُلِدَ وَيَوْمَ يَمُوْتُ وَيَوْمَ
يُبْعَثُ حَيًّا ﴿۱۵﴾ وَاذْكُرْ فِي الْكِتٰبِ مَرْيَمَ ۘ اِذِ انْتَبَذَتْ مِنْ اَهْلِهَا
مَكَانًا شَرْقِيًّا ﴿۱۶﴾ فَاتَّخَذَتْ مِنْ دُوْنِهِمْ حِجَابًا ۫ فَاَرْسَلْنَاۤ
اِلَيْهَا رُوْحَنَا فَتَمَثَّلَ لَهَا بَشَرًا سَوِيًّا ﴿۱۷﴾ قَالَتْ اِنِّيْۤ اَعُوْذُ
بِالرَّحْمٰنِ مِنْكَ اِنْ كُنْتَ تَقِيًّا ﴿۱۸﴾ قَالَ اِنَّمَاۤ اَنَا رَسُوْلُ رَبِّكِ ۖ
لِاَهَبَ لَكِ غُلٰمًا زَكِيًّا ﴿۱۹﴾ قَالَتْ اَنّٰى يَكُوْنُ لِيْ غُلٰمٌ وَّلَمْ
يَمْسَسْنِيْ بَشَرٌ وَّلَمْ اَكُ بَغِيًّا ﴿۲۰﴾ قَالَ كَذٰلِكِ ۚ قَالَ رَبُّكِ
هُوَ عَلَيَّ هَيِّنٌ ۚ وَلِنَجْعَلَهٗۤ اٰيَةً لِّلنَّاسِ وَرَحْمَةً مِّنَّا ۚ وَكَانَ
اَمْرًا مَّقْضِيًّا ﴿۲۱﴾ فَحَمَلَتْهُ فَانْتَبَذَتْ بِهٖ مَكَانًا قَصِيًّا ﴿۲۲﴾
فَاَجَآءَهَا الْمَخَاضُ اِلٰى جِذْعِ النَّخْلَةِ ۚ قَالَتْ يٰلَيْتَنِيْ مِتُّ
قَبْلَ هٰذَا وَكُنْتُ نَسْيًا مَّنْسِيًّا ﴿۲۳﴾ فَنَادٰىهَا مِنْ تَحْتِهَاۤ
اَلَّا تَحْزَنِيْ قَدْ جَعَلَ رَبُّكِ تَحْتَكِ سَرِيًّا ﴿۲۴﴾ وَهُزِّيْۤ
اِلَيْكِ بِجِذْعِ النَّخْلَةِ تُسٰقِطْ عَلَيْكِ رُطَبًا جَنِيًّا ﴿۲۵﴾

منزل ٤

మాటలాడలేవు అని దేవుఁడు పలికెను. 11. ఆ పిదప గదిలోనుండి వెలుపలికి వచ్చి తన జనులతో "ఉదయమున సాయంకాలమున దేవుని పవిత్రతను కొనియాడుఁడు" అని సైగలతో తెలిపెను. 12. ఓ యహ్యా! గ్రంథమును గట్టిగ పట్టుకొనుము. మేము అతనికి బాల్యము నందే జ్ఞానమొసంగితిమి. 13. మా నుండి కనికరమును, పవిత్రతను నొసంగితిమి. అతఁడు భక్తిపరుఁడు. 14. తన తల్లిదండ్రులకు సేవచేయువాఁడు. అతఁడు దౌర్జన్యము చేయువాఁడుగను, అవిధేయుఁడుగను ఉండలేదు. 15. అతఁడు పుట్టిన దినమందును అతఁడు చనిపోవు దినమందును అతఁడు సజీవియై లేచు దినమందును ఆతనికి శాంతి కలుగుఁగాక! 16. (ఓ ముహమ్మదు!) మర్యము తన వారిని వీడి తూర్పు దిక్కున నుండు గృహమును చేరినప్పటి విషయమును గూర్చి ఈ గ్రంథమున చర్చింపుము. 17. ఆ పిదప ఆమె ఒక తెరను వారికి అడ్డువేసికొనెను. ఆ పిదప ఆమె యొద్దకు మా దూతను పంపఁగా నతఁడు సంపూర్ణమానవుఁడై ఆమె ఎదుటకు వచ్చెను. 18. (అపుడు) ఆమె "నీవు భక్తుఁడవైనచో నీ నుండి దేవుని శరణము వేఁడుకొను చున్నాను" అని పలికెను. 19. "నేను నీకు పవిత్రుఁడైన పుత్రు నొసంగుటకై నీ ప్రభువు నుండి పంపఁబడిన దూతను మాత్రమే" అని దేవదూత పలికెను. 20. ఆమె "నాకెట్లు కుమారుఁడు గలుగును. నన్ను ఏ పురుషుఁడును తాఁకలేదు. నేను చెడు నడవడిక గల దానను కూడ కానే" అని పలికెను. 21. దేవదూత, ఇటులే అగును. "ఇది నాకు సులువు. మేము అతనిని ప్రజలకు ఒక సూచనగను మా దయకు కారకునిఁగను చేయుటకు అట్లు చేసితిమి. ఇది నిర్ణయింపఁబడిన విషయము." అని నీ ప్రభువు పలికెనని పలికెను. 22. ఆ పిదప ఆమె గర్భము దాల్చెను. ఆ పిదప ఆమె ఆ గర్భముతో దూర ప్రదేశమునకు వెళ్లిపోయెను. 23. ఆ పిదప ఆమె ప్రసవ వేదన వలన ఒక ఖర్జూరపు చెట్టు అడుగునకు వచ్చి "దీనికి మునుపే నేను చనిపోయి యుండినచో లోకము నన్ను మఱచిపోయి యుండినచో నెంత బాగుండెడిది" అని పలికెను. 24. అపుడు ఆమె క్రిందినుండి "నీవు దుఃఖపడవలదు. నీకు క్రిందుగ నీ ప్రభువు ఒకయూటను సృష్టించెను. 25. ఖర్జూరపు చెట్టు మొదలు పట్టి విదలింపుము. తాజా ఖర్జూరపు పండ్లు నీపైపడును.

26. ఫ-కులీ-వష్-రబీ-వ-ఖ్రీ-ఐనన్-ఫ-ఇమ్మా-తర-ఇన్న-మినల్-బషరి-అహేదన్-ఫ-ఖూలీ-ఇన్నీ-నజేర్తు-లిర్-రహ్మాని-సౌమన్-ఫలన్-ఉకల్లి-మల్-యౌమ-ఇన్-సియ్యా. 27. ఫ-అతత్-బిహీ-ఖౌమహా-తహ్మిలుహూ-ఖాలూ-యా-మర్యము-లఖద్-జీతి-షైఅన్-ఫరియ్యా. 28. యా-ఉఖ్త-హారూన-మా-కాన-అబూ-కిమ్-రఅ-సౌఇన్-వమా-కానత్-ఉమ్ముకి-బగియ్యా. 29. ఫ-అషారత్-ఇలైహి-ఖాలూ-కైఫ-నుకల్లిము-మన్-కాన-ఫిల్-మహ్ది-సబియ్యా. 30. ఖాల-ఇన్నీ-అబ్దుల్లాహి-ఆతా-నియల్-కితాబ-వ-జఅలనీ-నబియ్యా. 31. వ-జఅలనీ-ముబా-రకన్-ఐన-మా- కున్తు-వ-ఔసా-నీ-బిస్-సలాతి-వజ్-జకాతి-మాదుమ్తు-హయ్యా. 32. వ-బర్రమ్-బి-వాలి-దతీ-వ-లమ్-యజ్-అల్నీ-జబ్బారన్-ష-ఖియ్యా. 33. వస్-సలాము-అలయ్య-యౌమ-ఉలిత్తు-వ-యౌమ-అమూతు-వ-యౌమ-ఉబ్-అసు-హయ్యా. 34. జాలిక-ఈసబ్ను-మర్యమ-ఖౌలల్-హఖ్ఖ-ఖిల్లజీ-ఫీహి-యమ్-తరూన్. 35. మా-కాన-లిల్లాహి-అన్-యత్-తఖిజ-మిన్-వలదిన్-సుబ్-హానహూ. ఇజా-ఖజా-అమ్రన్-ఫ-ఇన్నమా-యఖూలు-లహూ-కున్-ఫ-యకూన్. 36. వ-ఇన్నల్లాహ-రబ్బీ-వ-రబ్బుకుమ్-ఫఅ్-బుదుహు. హాజా-సిరా-తుమ్-ముస్-తఖీమ్. 37. ఫఖ్-తల-ఫల్-అహ్-జాబు-మిమ్-బైని-హిమ్-ఫ-వైలుల్-లిల్ల-జీన-కఫరూ-మిమ్-మష్-హది-యౌమిన్-అజీమ్. 38. అస్-మిఅ్-బిహిమ్-వ-అబ్-సిర్-యౌమ-యాతూ-ననా-లాకినిజ్-జాలి-మూనల్-యౌమ-ఫీ-జలా-లిమ్-ముబీన్.

قال الم ١٦ ٣٠٨ مريم ١٩

فكلي واشربي وقري عينا فاما ترين من البشر احدا
فقولي اني نذرت للرحمن صوما فلن اكلم اليوم انسيا ﴿٢٦﴾
فاتت به قومها تحمله قالوا يمريم لقد جئت شيئا فريا ﴿٢٧﴾
يأخت هرون ما كان ابوك امرا سوء وما كانت امك بغيا ﴿٢٨﴾
فاشارت اليه قالوا كيف نكلم من كان في المهد صبيا ﴿٢٩﴾
قال اني عبد الله اتني الكتب وجعلني نبيا ﴿٣٠﴾ وجعلني
مبركا اين ما كنت واوصني بالصلوة والزكوة ما دمت
حيا ﴿٣١﴾ وبرا بوالدتي ولم يجعلني جبارا شقيا ﴿٣٢﴾ والسلم
علي يوم ولدت ويوم اموت ويوم ابعث حيا ﴿٣٣﴾ ذلك
عيسى ابن مريم قول الحق الذي فيه يمترون ﴿٣٤﴾ ما كان
لله ان يتخذ من ولد سبحنه اذا قضى امرا فانما يقول
له كن فيكون ﴿٣٥﴾ وان الله ربي وربكم فاعبدوه هذا
صراط مستقيم ﴿٣٦﴾ فاختلف الاحزاب من بينهم فويل
للذين كفروا من مشهد يوم عظيم ﴿٣٧﴾ اسمع بهم وابصر
يوم يأتوننا لكن الظلمون اليوم في ضلل مبين ﴿٣٨﴾

منزل ٤

26. ఇఁక నీవు తినుము. త్రాగుము. కన్నుల పండుగ చేసికొనుము. నీ వెవ్వనినైన చూచితివేని "నేను దేవుని కొఱకు ఉపవాస వ్రతము దాల్చితిని. కావున ఈ దినమున ఏ మానవునితోనైనను మాటలాడను" అని పలుకుము అని దేవదూత పలికెను. 27. ఆ పిదప ఆమె తన బిడ్డనెత్తికొని తన జనుల వద్దకు రాఁగా వారు "ఓ మర్యము! నీవు నింద్యమైన పని చేసితివి. 28. ఓ హారూను సోదరీ! నీ తండ్రి చెడ్డవాఁడు కాఁడు. నీ తల్లి చెడునడవడిక గలది కాదు' అని పలుకసాగిరి. 29. ఆ పిదప మర్యము తన బిడ్డను చేతితో చూపెను. వారు "ఒడిలోనున్న బాలునితో మే మెట్లు మాటలాడుదుము" అని పలికిరి. 30. ఈసా "నేను దేవుని సేవకుఁడను. అతఁడు నాకు గ్రంథ మొసంగెను. నన్ను ప్రవక్తగ నియమించెను. 31. నేనెచ్చటనుండినను శుభము గలవాఁడనుగ నన్ను చేసెను. నేను బ్రతికియున్నంత కాలము నమాజును గూర్చియు జకాతును గూర్చియు నాకు ఆజ్ఞనిచ్చి యున్నాఁడు. 32. నేను నా తల్లికి ఉపచారములు చేయువాఁడనుగ నన్ను చేసెను. నేను బలాత్కారము చేయువాఁడనుగను దురదృష్టవంతునిఁగను నన్ను చేయలేదు. 33. నేను పుట్టిన దినమందును మృతినొందు దినమందును మరల సజీవియై లేచు దినమందును నాకు శాంతి ఉన్నది" అని పలికెను. 34. ఇదియే మర్యము కుమారుఁడగు ఈసా విషయము. ఇదియే సత్యమైన మాట. ఇందు ప్రజలు వాదులాడుచున్నారు. 35. దేవుఁడు ఎవ్వనినైనను బిడ్డగఁజేసికొనువాఁడు కాఁడు. అతఁడు పరమ పవిత్రుఁడు. అతఁడు ఏదైన చేయఁగోరినచో దానిని అగుము అని చెప్పిన తోడనే అది అగును. 36. నిశ్చయముగ దేవుఁడు నాకును ప్రభువు. మీకును ప్రభువు. కావున ఆతనినే పూజింపుఁడు. ఇదియే స్థిరమైన సన్మార్గము (అని ఓ ప్రవక్తా! పలుకుము). 37. పిదప జనులు పరస్పరము అభిప్రాయభేదములు పొందిరి. కావున తిరస్కరించు అవిశ్వాసులకు ఒక గొప్ప దినము వచ్చునపుడు వినాశమున్నది. 38. వారు మా వద్దకు వచ్చు దినమందు ఎంతో బాగుగ వినుచు చూచుచుందురు. కాని ఈ దినమున దుష్టులు స్పష్టమైన దుర్మార్గమున పడియున్నారు.

39. వ-అన్-జేర్-హుమ్-యౌమల్-హస్-రతి-ఇజ్-ఖుజి-యల్-అమ్రు-వహుమ్-ఫీ-గఫ్-లతిన్-వహుమ్-లా-యూమినూన్. 40. ఇన్నా-నహ్ను-నరిసుల్-అర్జ-వ-మన్-అలైహా-వ-ఇలైనా-యుర్-జఊన్. 41. వజ్-కుర్-ఫిల్-కితాబి-ఇబ్రాహీమ-ఇన్నహూ-కాన-సిద్దీ-ఖన్-నబియ్యా. 42. ఇజ్-ఖాల-లి-అబీహి-యా-అబతి-లిమ-తత్-బుదు-మా-లా-యస్మఉ-వలా-యుబ్సిరు-వలా-యుగ్నీ-అన్క-షైఆ. 43. యా-అబతి-ఇన్నీ-ఖద్-జా-అనీ-మినల్-ఇల్మి-మాలమ్-యాతిక-ఫత్-తబిఅ్-నీ-అహ్-దిక-సిరా-తన్-సవియ్యా. 44. యా-అబతి-లా-తఅ్-బు-దిష్-షైతాన-ఇన్నష్-షైతాన-కాన-లిర్-రహ్మాని-అసియ్యా. 45. యా-అబతి-ఇన్నీ-అఖాఫు-అన్-యమస్-సక-అజా-బుమ్-మినర్-రహ్మాని. ఫ-తకూన-లిష్-షైతాని-వలియ్యా. 46. ఖాల-అ-రాగిబున్-అన్త-అన్-ఆలి-హతీ-యా-ఇబ్రాహీము-ల-ఇల్-లమ్-తన్-తహి-ల-అర్జు-మన్నక-వహ్-జుర్నీ-మలియ్యా. 47. ఖాల-సలా-మున్-అలైక-స-అస్-తగ్-ఫిరు-లక-రబ్బీ-ఇన్నహూ-కాన-బీ-హఫియ్యా. 48. వ-అఅ్-తజి-లుకుమ్-వమా-తద్-ఊన-మిన్-దూనిల్లాహి-వ-అద్-ఊ-రబ్బీ-అసా-అల్లా-అకూన-బి-దు-ఆఇ-రబ్బీ షఖియ్యా. 49. ఫ-లమ్మఅ్-తజ-లహుమ్-వమా-యఅ్బుదూన-మిన్-దూనిల్లాహి-వ-వహబ్నా-లహూ-ఇస్-హాఖ-వ-యఅ్-ఖూబ-వ-కుల్లన్-జఅల్నా-నబియ్యా. 50. వ-వహబ్నా-లహుమ్-మిర్-రహ్మతినా-వ-జఅల్నా-లహుమ్-లిసాన-సిద్-ఖిన్-అలియ్యా. 51. వజ్-కుర్-ఫిల్-కితాబి-మూసా-ఇన్నహూ-కాన-ముఖ్-లసన్-వకాన-రసూలన్-నబియ్యా.

قال الم ١٦ ٣٠٩ مريم ١٩

وَأَنذِرْهُمْ يَوْمَ الْحَسْرَةِ إِذْ قُضِيَ الْأَمْرُ وَهُمْ فِي غَفْلَةٍ وَهُمْ
لَا يُؤْمِنُونَ ﴿٣٩﴾ إِنَّا نَحْنُ نَرِثُ الْأَرْضَ وَمَنْ عَلَيْهَا وَإِلَيْنَا
يُرْجَعُونَ ﴿٤٠﴾ وَاذْكُرْ فِي الْكِتَابِ إِبْرَاهِيمَ ۚ إِنَّهُ كَانَ صِدِّيقًا
نَبِيًّا ﴿٤١﴾ إِذْ قَالَ لِأَبِيهِ يَا أَبَتِ لِمَ تَعْبُدُ مَا لَا يَسْمَعُ وَلَا يُبْصِرُ وَ
لَا يُغْنِي عَنكَ شَيْئًا ﴿٤٢﴾ يَا أَبَتِ إِنِّي قَدْ جَاءَنِي مِنَ الْعِلْمِ مَا لَمْ
يَأْتِكَ فَاتَّبِعْنِي أَهْدِكَ صِرَاطًا سَوِيًّا ﴿٤٣﴾ يَا أَبَتِ لَا تَعْبُدِ الشَّيْطَانَ
إِنَّ الشَّيْطَانَ كَانَ لِلرَّحْمَٰنِ عَصِيًّا ﴿٤٤﴾ يَا أَبَتِ إِنِّي أَخَافُ أَن
يَمَسَّكَ عَذَابٌ مِّنَ الرَّحْمَٰنِ فَتَكُونَ لِلشَّيْطَانِ وَلِيًّا ﴿٤٥﴾ قَالَ أَرَاغِبٌ
أَنتَ عَنْ آلِهَتِي يَا إِبْرَاهِيمُ لَئِن لَّمْ تَنتَهِ لَأَرْجُمَنَّكَ وَاهْجُرْنِي مَلِيًّا ﴿٤٦﴾
قَالَ سَلَامٌ عَلَيْكَ سَأَسْتَغْفِرُ لَكَ رَبِّي إِنَّهُ كَانَ بِي حَفِيًّا ﴿٤٧﴾ وَ
أَعْتَزِلُكُمْ وَمَا تَدْعُونَ مِن دُونِ اللَّهِ وَأَدْعُو رَبِّي عَسَىٰ أَلَّا
أَكُونَ بِدُعَاءِ رَبِّي شَقِيًّا ﴿٤٨﴾ فَلَمَّا اعْتَزَلَهُمْ وَمَا يَعْبُدُونَ مِن
دُونِ اللَّهِ وَهَبْنَا لَهُ إِسْحَاقَ وَيَعْقُوبَ وَكُلًّا جَعَلْنَا نَبِيًّا ﴿٤٩﴾
وَوَهَبْنَا لَهُم مِّن رَّحْمَتِنَا وَجَعَلْنَا لَهُمْ لِسَانَ صِدْقٍ عَلِيًّا ﴿٥٠﴾
وَاذْكُرْ فِي الْكِتَابِ مُوسَىٰ إِنَّهُ كَانَ مُخْلَصًا وَكَانَ رَسُولًا نَّبِيًّا ﴿٥١﴾

منزل ٤

39. కార్యమును గూర్చి తీర్పు జరిగినపుడు అవిశ్వాసులు పశ్చాత్తాపము నొందు దినమును గూర్చి వారిని భయపెట్టుము. వారు అశ్రద్ధ వహించి యున్నారు. వారు నమ్మరు. 40.నిశ్చయముగ మేము భూమికిని, అందుండు వారికిని వారసులము. వారు మా యొద్దకే మరలి వత్తురు. 41. ఈ ఖురాను గ్రంథములో ఇబ్రాహీమును గూర్చిచర్చింపుము. నిశ్చయముగ ఆతఁడు సత్యవంతుఁడగు ప్రవక్త. 42. ఆతఁడు తన తండ్రితో "ఓ నా తండ్రీ! వినలేని చూడలేని నీకు ఏమియు పనికి రానట్టి దానిని నీవేల పూజించుచున్నావు. 43. ఓ నా తండ్రీ! నీకుఁగలుగని జ్ఞానము నాకుఁ గలిగినది. కావున నన్ను అనుసరింపుము. నీకు సరియైన మార్గము చూపుదును. 44. ఓ నాయనా! సైతానును పూజింపకుము. నిశ్చయముగ సైతాను దేవునికి అవిధేయుఁడు. 45. ఓ నా తండ్రీ! దేవుని నుండి నీకు శిక్ష గలుగునని నాకు భీతి గలదు. నీవు సైతానునకు తోడుగనైపోదువు" అని పలికినపుడు, 46. ఇబ్రాహీము తండ్రి "ఓ ఇబ్రాహీము! నీవు నా దైవములను తిరస్కరించు చున్నావా? నీవు (తిరస్కారమును) మానుకొనక పోతివా? నిన్ను రాళ్లతోఁ గొట్టుదును. చిరకాలమువఱకు నన్ను వదలిపొమ్ము" అని పలికెను. 47. ఇబ్రాహీము "నీకు సలామ్. నీ కొఱకు నా ప్రభువును క్షమాపణ వేఁడెదను. నిశ్చయముగ ఆతఁడు నాపై కనికరము గలిగియున్నాఁడు. 48. మిమ్ములను, మీరు దేవుని వదలి పూజించునట్టి వారిని వదలుచున్నాను. నేను నా ప్రభువును ప్రార్థింతును. నేను నా ప్రభువును ప్రార్థించి నిష్ఫలుఁడను కాను అని నాకు ఆశ గలదు" అని పలికెను. 49. ఆ పిదప ఇబ్రాహీము, వారిని వారు దేవుని వదలి పూజించునట్టి దైవములు వదలిపోఁగా మేము ఆతనికి ఇస్హాఖును, యాఖూబును అనుగ్రహించితిమి. వారిద్దఱిని ప్రవక్తలుగ నియమించితిమి. 50. వారికి మా దయను అనుగ్రహించితిమి. వారికి గొప్ప కీర్తి గలుగఁజేసితిమి. 51. ఈ ఖురాను గ్రంథమునందు మూసాను గూర్చి చర్చింపుము. నిశ్చయముగ ఆతఁడు ఎన్నుకొనఁబడిన యాతఁడు. మఱియు ఆతఁడు పంపఁబడిన ప్రవక్త.

52. వ-నా-దైనాహు-మిన్-జాని-బిత్-తూరిల్-ఐమని-వ-
ఖర్-రబ్నాహు-నజియ్యా. 53. వ-వహబ్నా-లహూ-మిర్-
రహ్-మతినా-అఖాహు-హారూన-నబియ్యా. 54. వజ్-కుర్-
ఫిల్-కితాబి-ఇస్మాఈల-ఇన్నహూ-కాన-సాది-ఖల్-వఅ్‌ది-
వకాన-రసూలన్-నబియ్యా. 55. వకాన-యామురు-అహ్-
లహూ-బిస్-సలాతి-వజ్-జకాతి-వకాన-ఇన్ద-రబ్బిహీ-
మర్‌జియ్యా 56. వజ్-కుర్-ఫిల్-కితాబి-ఇద్రీస-ఇన్నహూ-
కాన-సిద్దీ-ఖన్-నబియ్యా. 57. వ-రఫఅ్-నాహు-మకానన్-
అలియ్యా. 58. ఉలాఇ-కల్లజీన-అన్-అమల్లాహు-
అలైహిమ్-మినన్-నబియ్యీన-మిన్-జుర్రి-య్యతి ఆదమ-
వ మిమ్-మన్-హమల్నా-మఅ-నూహిన్ వమిన్-
జుర్రియ్యతి-ఇబ్రా-హీమ-వ-ఇస్రా-ఈల-వ-మిమ్మన్-
హదైనా-వజ్-తబైనా. ఇజా-తుత్లా-అలై-హిమ్-ఆయా-
తుర్-రహ్మాని-ఖర్రూ-సుజ్-జదన్-వ-బుకియ్యా. 59. ఫ-
ఖలఫ-మిమ్-బఅ్-దిహిమ్-ఖల్-ఫున్-అజా-ఉస్-సలాత-
వత్-తబ-ఉష్-షహ-వాతి-ఫ-సౌఫ-యల్-ఖౌన-గయ్యా.
60. ఇల్లా-మన్-తాబ-వ-ఆమన-వ-అమిల-సాలి-హన్-
ఫ-ఉలా-ఇక-యద్-ఖులూనల్-జన్నత-వలా-యుజ్-
లమూన-షైఆ. 61. జన్నాతి-అద్‌ని-నిల్లతీ-వఅదర్-
రహ్మాను-ఇబా-దహూ-బిల్-గైబి. ఇన్నహూ-కాన-వఅ్-
దుహూ-మా-తియ్యా. 62. లా-యస్‌మ-ఊన-ఫీహ-లగ్-
వన్-ఇల్లా-సలామా. వ-లహుమ్-రిజ్-ఖుహుమ్-ఫీహా-బుక్-
రతన్-వ-అషియ్యా. 63. తిల్-కల్-జన్న-తుల్-లతీ-
నూరిసు-మిన్-ఇబా-దినా-మన్-కాన-తఖియ్యా.

قال الم ١٦ ٣١٠ مريم ١٩

وَنَادَيْنٰهُ مِنْ جَانِبِ الطُّوْرِ الْاَيْمَنِ وَقَرَّبْنٰهُ نَجِيًّا ﴿٥٢﴾ وَ
وَهَبْنَا لَهٗ مِنْ رَّحْمَتِنَآ اَخَاهُ هٰرُوْنَ نَبِيًّا ﴿٥٣﴾ وَاذْكُرْ فِي الْكِتٰبِ
اِسْمٰعِيْلَ اِنَّهٗ كَانَ صَادِقَ الْوَعْدِ وَكَانَ رَسُوْلًا نَّبِيًّا ﴿٥٤﴾ وَ
كَانَ يَاْمُرُ اَهْلَهٗ بِالصَّلٰوةِ وَالزَّكٰوةِ وَكَانَ عِنْدَ رَبِّهٖ مَرْضِيًّا ﴿٥٥﴾
وَاذْكُرْ فِي الْكِتٰبِ اِدْرِيْسَ اِنَّهٗ كَانَ صِدِّيْقًا نَّبِيًّا ﴿٥٦﴾ وَّرَفَعْنٰهُ
مَكَانًا عَلِيًّا ﴿٥٧﴾ اُولٰٓئِكَ الَّذِيْنَ اَنْعَمَ اللّٰهُ عَلَيْهِمْ مِّنَ النَّبِيّٖنَ
مِنْ ذُرِّيَّةِ اٰدَمَ وَمِمَّنْ حَمَلْنَا مَعَ نُوْحٍ وَّمِنْ ذُرِّيَّةِ اِبْرٰهِيْمَ
وَاِسْرَآءِيْلَ وَمِمَّنْ هَدَيْنَا وَاجْتَبَيْنَا اِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيٰتُ
الرَّحْمٰنِ خَرُّوْا سُجَّدًا وَّبُكِيًّا ﴿٥٨﴾ فَخَلَفَ مِنْ بَعْدِهِمْ خَلْفٌ السجدة
اَضَاعُوا الصَّلٰوةَ وَاتَّبَعُوا الشَّهَوٰتِ فَسَوْفَ يَلْقَوْنَ غَيًّا ﴿٥٩﴾
اِلَّا مَنْ تَابَ وَاٰمَنَ وَعَمِلَ صَالِحًا فَاُولٰٓئِكَ يَدْخُلُوْنَ
الْجَنَّةَ وَلَا يُظْلَمُوْنَ شَيْئًا ﴿٦٠﴾ جَنّٰتِ عَدْنِ الَّتِيْ وَعَدَ
الرَّحْمٰنُ عِبَادَهٗ بِالْغَيْبِ اِنَّهٗ كَانَ وَعْدُهٗ مَاْتِيًّا ﴿٦١﴾ لَا يَسْمَعُوْنَ
فِيْهَا لَغْوًا اِلَّا سَلٰمًا وَلَهُمْ رِزْقُهُمْ فِيْهَا بُكْرَةً وَّعَشِيًّا ﴿٦٢﴾
تِلْكَ الْجَنَّةُ الَّتِيْ نُوْرِثُ مِنْ عِبَادِنَا مَنْ كَانَ تَقِيًّا ﴿٦٣﴾

منزل ٤

52. మేము తూరుకొండ కుడి ప్రక్కనుండి ఆతనిని పిలిచితిమి. రహస్యము చెప్పుటకు ఆతనిని మమ్ము
సమీపింపజేసితిమి. 53. మా యనుగ్రహముచే ఆతని యన్న యగు హారూను ప్రవక్తగ నియమించి యాతనికి
నొసంగితిమి. 54.. ఈ ఖురాను గ్రంథములో ఇస్మాయీలును గూర్చి చర్చింపుము. నిశ్చయముగ ఆతఁడు వాగ్దానమున
సత్యవంతుఁడు. ఆతఁడు పంపఁబడిన ప్రవక్త. 55. ఆతఁడు నమాజును గూర్చి తన యింటివారిని ఆజ్ఞాపించు
చుండెను. తన ప్రభువునకు ప్రియుఁడై యుండెను. 56. ఈ ఖురాను గ్రంథములో ఇద్రీసును గూర్చి చర్చింపుము.
నిశ్చయముగ ఆతఁడు సత్యవంతుఁడైన ప్రవక్త. 57. మే మాతనిని ఉన్నత స్థానమునకు చేర్చితిమి. 58. వారు దేవుఁడు
అనుగ్రహించిన ప్రవక్తలలోని వారలు. వారు ఆదము సంతతివారు వారిలో కొందఱు, మేము ఎవ్వరిని నూహుతోపాటు
నావలో నెక్కించితిమో వారి సంతతివారు. వారిలో కొందఱు, ఇబ్రాహీము యాఖూబు సంతతివారలు. వారందఱును
మేము సన్మార్గము చూపి యెన్నుకొన్న వారిలో చేరినవారు. దైవవాక్యములు వారి యెదుట పఠింపఁబడునపుడు
వారు కన్నీరు విడుచుచు సాష్టాంగపడుదురు. 59. వారి పిదప కొందఱు అయోగ్యులువచ్చి నమాజును వదిలిపెట్టిరి.
అధర్మమగు కోరికల ననుసరించిరి. కావున వారు సమీపముననే వినాశము పొందుదురు. 60. కాని ఎవరు క్షమాపణ
వేఁడుకొని విశ్వసించి సత్కార్యములు చేసిరో వారు స్వర్గములో ప్రవేశింతురు. వారికెట్టి నష్టము గలుగదు. 61.
దేవుఁడు తన భక్తులకు అగోచరములైనట్టి సదా యుండు స్వర్గవనములఁగూర్చి వారికి వాగ్దానము చేసెను. నిశ్చయముగా
వారు ఆతని వాగ్దానమును తప్పక పొందుదురు. 62. వారు ఆ స్వర్గవనములలో సలామ్- తప్ప వ్యర్థపు మాటలు
వినరు. వారికి అందు ఉదయమును సాయంకాలమును ఆహారము లభించును. 63. మా సేవకులలో నెవఁడు
భయభక్తులతో నుండునో వానికి ఈ స్వర్గ మొసంగుదుము.

64. వమా-నత-నజ్-జెలు-ఇల్లా-బి-అమ్‌రి-రబ్బిక-లహూ-మా-బైన-ఐదీనా-వమా-ఖల్‌ఫనా-వ-మా-బైన-జాలిక-వమా-కాన-రబ్బుక-నసియ్యా. 65. రబ్బుస్-సమావాతి-వల్-అర్‌జి-వమా-బైన-హుమా-ఫత్-బుద్‌హు-వస్-తబిర్-లి-ఇబా-దతిహీ. హల్-తత్-లము-లహూ-సమియ్యా. 66. వ-య-ఖూలుల్-ఇన్‌సాను-అ-ఇజా-మామిత్తు-ల-సౌఫ-ఉఖ్-రజు-హేయ్యా. 67. అవ-లా-యజ్-కురుల్-ఇన్‌సాను-అన్నా-ఖలఖ్నాహు-మిన్-ఖబ్లు-వ-లమ్-యకు-షైఅ. 68. ఫవ-రబ్బిక-ల-నహ్-షు-రన్నహుమ్-వష్-షయా-తీన-సుమ్మ ల-నుహ్-జి-రన్నహుమ్-హౌల-జహన్నమ-జిసియ్యా. 69. సుమ్మ-లనన్-జీ-తన్న-మిన్-కుల్లి-షీఅతిన్-అయ్యు-హుమ్-అషద్దు-అలర్-రహ్మాని-ఇతియ్యా. 70. సుమ్మ-ల-నహ్ను-అత్-లము-బిల్ల జీన-హుమ్-ఔలా-బిహా-సీలియ్యా. 71. వ-ఇన్-మిన్‌కుమ్-ఇల్లా-వారి-దుహా-కాన-అలా-రబ్బిక-హత్-మమ్-మఖ్‌జియ్యా. 72. సుమ్మ-ను-నజ్-జిల్ల-జీనత్-తఖౌ-వ-నజరుజ్-జాలిమీన-ఫీహా-జిసియ్యా. 73. వ-ఇజా-తుత్లా-అలై-హిమ్-ఆయాతునా-బయ్యి-నాతిన్-ఖాలల్-లజీన-కఫరూ-లిల్ల జీన-ఆమనూ-అయ్యుల్-ఫరీ-ఖైని-ఖైరుమ్-మఖామన్-వ-అహ్‌సను-నదియ్యా. 74. వ-కమ్-అహ్-లక్నా-ఖబ్-లహుమ్-మిన్-ఖర్‌నిన్-హుమ్-అహ్‌సను-అసాసన్-వ-రీయా. 75. ఖుల్-మన్-కాన-ఫిజ్-జలా-లతి-ఫల్-యమ్-దుద్-లహుర్-రహ్మాను-మద్దా. హత్తా-ఇజా-రఔ-మా-యూ-అదూన-ఇమ్మల్-అజాబ-వ-ఇమ్మస్-సాఅత. ఫస-యత్-లమూన-మన్-హువ షర్రుమ్-మకానన్-వ-అజ్-అఫు-జున్దా.

قال الم ١٦ ٣١١ مريم ١٩

وَمَا نَتَنَزَّلُ اِلَّا بِاَمْرِ رَبِّكَ لَهٗ مَا بَيْنَ اَيْدِيْنَا وَمَا خَلْفَنَا
وَمَا بَيْنَ ذٰلِكَ وَمَا كَانَ رَبُّكَ نَسِيًّا ﴿٦٤﴾ رَبُّ السَّمٰوٰتِ وَ
الْاَرْضِ وَمَا بَيْنَهُمَا فَاعْبُدْهُ وَاصْطَبِرْ لِعِبَادَتِهٖ هَلْ تَعْلَمُ
لَهٗ سَمِيًّا ﴿٦٥﴾ وَيَقُوْلُ الْاِنْسَانُ ءَاِذَا مَا مِتُّ لَسَوْفَ اُخْرَجُ حَيًّا ﴿٦٦﴾
اَوَلَا يَذْكُرُ الْاِنْسَانُ اَنَّا خَلَقْنٰهُ مِنْ قَبْلُ وَلَمْ يَكُ شَيْـًٔا ﴿٦٧﴾
فَوَرَبِّكَ لَنَحْشُرَنَّهُمْ وَالشَّيٰطِيْنَ ثُمَّ لَنُحْضِرَنَّهُمْ حَوْلَ جَهَنَّمَ
جِثِيًّا ﴿٦٨﴾ ثُمَّ لَنَنْزِعَنَّ مِنْ كُلِّ شِيْعَةٍ اَيُّهُمْ اَشَدُّ عَلَى الرَّحْمٰنِ
عِتِيًّا ﴿٦٩﴾ ثُمَّ لَنَحْنُ اَعْلَمُ بِالَّذِيْنَ هُمْ اَوْلٰى بِهَا صِلِيًّا ﴿٧٠﴾ وَاِنْ
مِّنْكُمْ اِلَّا وَارِدُهَا كَانَ عَلٰى رَبِّكَ حَتْمًا مَّقْضِيًّا ﴿٧١﴾ ثُمَّ نُنَجِّي
الَّذِيْنَ اتَّقَوْا وَّنَذَرُ الظّٰلِمِيْنَ فِيْهَا جِثِيًّا ﴿٧٢﴾ وَاِذَا تُتْلٰى عَلَيْهِمْ
اٰيٰتُنَا بَيِّنٰتٍ قَالَ الَّذِيْنَ كَفَرُوْا لِلَّذِيْنَ اٰمَنُوْٓا اَيُّ الْفَرِيْقَيْنِ
خَيْرٌ مَّقَامًا وَّاَحْسَنُ نَدِيًّا ﴿٧٣﴾ وَكَمْ اَهْلَكْنَا قَبْلَهُمْ مِّنْ قَرْنٍ هُمْ
اَحْسَنُ اَثَاثًا وَّرِءْيًا ﴿٧٤﴾ قُلْ مَنْ كَانَ فِي الضَّلٰلَةِ فَلْيَمْدُدْ لَهُ
الرَّحْمٰنُ مَدًّا حَتّٰٓى اِذَا رَاَوْا مَا يُوْعَدُوْنَ اِمَّا الْعَذَابَ وَاِمَّا
السَّاعَةَ فَسَيَعْلَمُوْنَ مَنْ هُوَ شَرٌّ مَّكَانًا وَّاَضْعَفُ جُنْدًا ﴿٧٥﴾

منزل ٤

64. నీ ప్రభువు నాజ్ఞలేనిది మేము రాలేము. మా కెదుట నున్నదియు మాకు వెనుక నున్నదియు వాని మధ్యనున్నదియు సర్వము ఆతనిదే. నీ ప్రభువు మఱచిపోవు వాఁడు కాఁడు. 65. అతఁడు ఆకాశములకును భూమికిని వాని మధ్యనున్న సమస్తమునకును ప్రభువు. కావున ఆతనినే ఆరాధింపుము, ఆతని ప్రార్థనయందు స్థిరముగ నుండుము. ఎవఁడైన ఆతనికి సాటి గలఁడు అని నీకు తెలియునా! (అని దేవదూత చెప్పెను.) 66. నేను చనిపోయిన పిదప సజీవియై లేచెదనా ఏమి! అని మానవుఁడు పలుకును. 67. మునుపు మానవుఁడు ఏమియు లేనపుడు మేము వానిని సృష్టించిన విషయము వానికి జ్ఞప్తి లేదా! 68. నీ ప్రభువు సాక్షి! నిశ్చయముగ మేము వారిని మఱియు వారితోపాటు సైతానులను కూడ మోఁకాళ్లపైపడి యుండు స్థితిలో నరకమునకు చుట్టు సమావేశ పఱచెదము. 69. ఆ పిదప వారిలో నెవరు ఎక్కువగ దేవునికి అవిధేయులై యుండిరో వారిని వేఱుపఱచెదము. 70. ఎవరు నరకములో పడుటకు నెక్కువ అర్హులో వారు మాకు బాగుగఁదెలియును. 71. మీలో ప్రతివాఁడును దానిని దాఁటవలసి యున్నది. ఇది నీ ప్రభువు నియమించినట్టి వాగ్దానము. తప్పక అయితీరును. 72. ఆ పిదప భయభక్తులు గల వారిని రక్షించుము. దుర్మార్గులు మోఁకాళ్లపై పడి యుండునట్లుగ అందు వదలుదుము. 73. మా స్పష్టమైన సూచనలు ఈ ప్రజల యెదుట పఠింపఁబడునపుడు తిరస్కరించిన అవిశ్వాసులు, "రెండు సంఘముల వారిలో ఎవరి యిండ్లు మేలైనవి. మఱియు ఎవరి సభ చాల బాగున్నది" అని ముసల్మానులతో పలుకుదురు. 74. వీరికి మునుపు, వీరికంటె నెక్కువ సామానులును శోభయుఁ గలిగియున్న పెక్కు సంఘముల వారిని మేము నాశము చేసితిమి. 75. "ఎవరు దుర్మార్గములో పడియున్నారో అదే దేవుఁడు వారిని వదలిపెట్టుచుండును. తుదకు వారు, తమకు వాగ్దానము చేయఁబడినట్టి, శిక్షను లేదా తుది దినమును చూచునపుడు ఎవరి నివాసము చాల చెడ్డదో, ఎవరి సహాయులు బలహీనులో, తెలిసికొందురు" అని ఓ ప్రవక్త! పలుకుము.

76. వ-యజీ-దుల్లా-హుల్-లజీ-నహ్-తదౌ-హుదన్. వల్-బా-ఖియాతుస్-సాలి-హేతు-ఖైరున్-ఇన్ద-రబ్బిక-సవా-బన్-వ-ఖైరుమ్-మరద్దా. 77. అఫ-రఐ-తల్లజీ-కఫర-బి-ఆయాతినా-వ-ఖాల-ల-ఊత-యన్న-మాలన్-వ-వలదా. 78. అత్-తల-అల్-గైబ-అమిత్-తఖజ-ఇన్-దర్-రహ్మాని-అహ్దా. 79. కల్లా.స-నక్-తుబు-మా-యఖూలు-వ-నముద్దు-లహూ-మినల్-అజాబి-మద్దా. 80. వన-రిసుహూ-వమా-యఖూలు-వ-యాతీనా-ఫర్దా. 81. వత్-తఖజూ-మిన్-దూనిల్లాహి-ఆలి-హతల్-లి-యకూనూ-లహుమ్-ఇజ్‌జా. 82. కల్లా-సయక్-ఫురూన-బి-ఇబా-దతిహిమ్-వ-యకూ-నూన-అలైహిమ్-జిద్దా. 83. అలమ్-తర-అన్నా-అర్‌సల్-నష్-షయాతీన-అలల్-కాఫిరీన-త-ఉజ్-జుహుమ్-అజ్‌జా. 84. ఫలా-తత్-జల్-అలైహిమ్. ఇన్నమా-నఉద్దు-లహుమ్-అద్దా. 85. యౌమ-నహ్-షురుల్-ముత్త-ఖీన-ఇలర్-రహ్మాని-వఫ్దా. 86. వ-నసూఖుల్-ముజ్-రిమీన-ఇలా-జహన్నమ-విర్దా. 87. లా-యమ్-లికూ-నష్-షఫా-అత-ఇల్లా-మనిత్-తఖజ-ఇన్-దర్-రహ్మాని-అహ్దా. 88. వ-ఖాలుత్-తఖ-జర్-రహ్మాను-వలదా. 89. లఖద్-జీతుమ్-షైఅన్-ఇద్దా. 90. తకా-దుస్-సమావాతు-యత-ఫత్‌తర్న-మిన్‌హు-వతన్-షఖ్-ఖుల్-అర్‌జు-వ-తఖిర్రుల్-జిబాలు-హద్దా. 91. అన్-దఔలిర్-రహ్మాని-వలదా. 92. వ-మా-యమ్-బగీ-లిర్-రహ్మాని-అన్-యత-తఖిజ-వలదా. 93. ఇన్-కుల్లు-మన్-ఫిస్-సమా-వాతి-వల్-అర్‌జి-ఇల్లా-ఆతిర్-రహ్మాని-అబ్దా. 94. లఖద్-అహ్-సాహుమ్-వ-అద్ద-హుమ్-అద్దా. 95. వ-కుల్లు-హుమ్-ఆతీహి-యౌమల్-ఖియా-మతి-ఫర్దా.

قال الم ١٦ ٣١٢ مريم ١٩

وَيَزِيدُ اللّٰهُ الَّذِينَ اهْتَدَوْا هُدًى ۗ وَالْبٰقِيٰتُ الصّٰلِحٰتُ
خَيْرٌ عِنْدَ رَبِّكَ ثَوَابًا وَّخَيْرٌ مَّرَدًّا ۝ أَفَرَءَيْتَ الَّذِي كَفَرَ
بِاٰيٰتِنَا وَقَالَ لَأُوتَيَنَّ مَالًا وَّوَلَدًا ۝ أَطَّلَعَ الْغَيْبَ أَمِ اتَّخَذَ
عِنْدَ الرَّحْمٰنِ عَهْدًا ۝ كَلَّا ۚ سَنَكْتُبُ مَا يَقُولُ وَنَمُدُّ لَهُ مِنَ
الْعَذَابِ مَدًّا ۝ وَّنَرِثُهُ مَا يَقُولُ وَيَأْتِينَا فَرْدًا ۝ وَاتَّخَذُوا
مِنْ دُونِ اللّٰهِ اٰلِهَةً لِّيَكُونُوا لَهُمْ عِزًّا ۝ كَلَّا ۚ سَيَكْفُرُونَ
بِعِبَادَتِهِمْ وَيَكُونُونَ عَلَيْهِمْ ضِدًّا ۝ أَلَمْ تَرَ أَنَّا أَرْسَلْنَا الشَّيٰطِينَ
عَلَى الْكٰفِرِينَ تَؤُزُّهُمْ أَزًّا ۝ فَلَا تَعْجَلْ عَلَيْهِمْ ۖ إِنَّمَا نَعُدُّ لَهُمْ عَدًّا ۝
يَوْمَ نَحْشُرُ الْمُتَّقِينَ إِلَى الرَّحْمٰنِ وَفْدًا ۝ وَّنَسُوقُ الْمُجْرِمِينَ
إِلٰى جَهَنَّمَ وِرْدًا ۝ لَا يَمْلِكُونَ الشَّفَاعَةَ إِلَّا مَنِ اتَّخَذَ عِنْدَ
الرَّحْمٰنِ عَهْدًا ۝ وَقَالُوا اتَّخَذَ الرَّحْمٰنُ وَلَدًا ۝ لَقَدْ جِئْتُمْ شَيْئًا
إِدًّا ۝ تَكَادُ السَّمٰوٰتُ يَتَفَطَّرْنَ مِنْهُ وَتَنْشَقُّ الْأَرْضُ وَتَخِرُّ الْجِبَالُ
هَدًّا ۝ أَنْ دَعَوْا لِلرَّحْمٰنِ وَلَدًا ۝ وَمَا يَنْبَغِي لِلرَّحْمٰنِ أَنْ يَتَّخِذَ وَلَدًا ۝
إِنْ كُلُّ مَنْ فِي السَّمٰوٰتِ وَالْأَرْضِ إِلَّآ اٰتِي الرَّحْمٰنِ عَبْدًا ۝ لَقَدْ
أَحْصٰىهُمْ وَعَدَّهُمْ عَدًّا ۝ وَكُلُّهُمْ اٰتِيهِ يَوْمَ الْقِيٰمَةِ فَرْدًا ۝

منزل ٤

76. దేవుఁడు సన్మార్గము పొందినవారికి సన్మార్గము హెచ్చించును. చిరకాలముగనుండు సత్కార్యములు, పుణ్యములు ఫలితమును బట్టి నీ ప్రభువు నొద్ద చాల శ్రేష్టములైనవి. 77. మా వాక్యములను తిరస్కరించి (పరమందు) నాకు ధనమును సంతానము లభించునని పలుకునట్టి వానిని నీవు చూచితివా! 78. ఏమి వాఁడు అగోచరమును తెలిసికొనెనా! లేదా వాఁడు దేవుని నుండి వాగ్దానము పుచ్చుకొనెనా! 79. అట్లు కాదు. వాఁడు చెప్పునది మేము వ్రాసి యుంచెదము. వానికి బాధ హెచ్చించుచుందుము. 80. వాఁడు చెప్పిన వస్తువులకు మేము వారసులగుదుము. వాఁడు మా వద్దకు ఒంటరిగ వచ్చును. 81. ఈ అవిశ్వాసులు దేవుని వదలి తమకు సహాయముగ ఇతర దేవతలను స్వీకరించి యున్నారు. 82. ఆ దేవతలు అట్టివారు కారు. వారి ప్రార్థనను తిరస్కరింతురు. మఱియు వారికి విరోధులగుదురు. 83. తిరస్కరించు అవిశ్వాసులపై సైతానులను వదలి యున్నారము. వారు వారిని ప్రేరేపించు చుందురు. అను విషయము నీకు తెలియదా! 84. కావున వారి విషయమున నీవు తొందరపడకుము. మేము అందఱిని లెక్కించి యున్నారము. 85. ఆ దినమున భక్తులను అతిథులఁగ దేవుని వద్దకు చేర్చెదము. 86. పాపాత్ములను దాహము గల వారలఁగఁజేసి నరకమునకు తోలెదము. 87. దేవుని సెలవు పుచ్చుకొన్న వారు తప్ప నితరులు సిఫారసు చేయఁజాలరు. 88. "దేవుఁడు బిడ్డలు గలిగి యున్నాఁడు" అని అవిశ్వాసులు పలుకుదురు. 89. మీరు చాల నీచమైన మాట పలికితిరి. 90. దానివలన ఆకాశములు చీలిపోయి భూమిబ్రద్దలై పర్వతములుబ్రద్దలై పడిపోవుటకు సంసిద్ధములై యున్నవి. దేవునికి బిడ్డలు గలరు అని వారు పలికి నందులకు అట్లు కానున్నది. 92. తన కొఱకు ఒకనిని బిడ్డగాఁజేసికొనుట దేవునికి తగదు. భూమ్యాకాశములలో నున్న అందఱును దేవుని వద్దకు దాసులై వత్తురు. 94. నిశ్చయముగ దేవుఁడు వారిని వ్యాపించి యున్నాఁడు. వారిని లెక్కించి యున్నాఁడు. 95. తీర్పుదినమందు అతని వద్దకు ఒకరొకరుగా వత్తురు.

96. ఇన్నల్-లజీన-ఆమనూ-వ-తమి-లుస్-సాలిహాతి-
సయజ్-తలు-లహు-ముర్-రహ్మాను-వుద్దా. 97 ఫ-
ఇన్నమా-యస్-సర్నాహు-బి-లిసానిక-లి-తుబష్-షిర-
బిహిల్-ముత్త-ఖీన-వ-తున్-జీర-బిహీ-ఖౌమల్-లుద్దా.
98. వ-కమ్-అహ్-లక్నా-ఖబ్-లహుమ్-మిన్-ఖర్-నిన్-
హల్-తుహీస్సు-మిన్-హుమ్-మిన్-అహదిన్-ఔ-తస్-మ
ఉ-లహుమ్--రిక్-జా.

***సూరయే తాహా, మక్కీ, రుకూ-8, ఆయతెఁ-135***

బిస్మిల్లా-హిర్రహ్మా-నిర్రహీమ్

1. తాహా. 2 మాఅన్--జెల్నా-తలైకల్-ఖుర్-ఆన-లి-
తష్ఖా-3. ఇల్లా-తజ్-కిరతల్-లిమన్-యఖ్షా. 4. తన్-
జీలమ్-మిమ్మన్-ఖల-ఖల్-అర్జ-వస్-సమా-వాతిల్-
ఉలా. 5. అర్-రహ్మాను-తలల్-తర్-షిస్-తవా. 6. లహూ-
మా-ఫిస్-సమా-వాతి-వమా-ఫిల్-అర్జి-వమా-బైన
హుమా. వమా-తహ్-తస్-సరా. 7. వ-ఇన్-తజ్-హర్-బిల్-
ఖౌలి-ఫ-ఇన్నహూ-యతే-లముస్-సిర్ర-వ-అఖ్ఫా. 8.
అల్లాహు-లాఇలాహ-ఇల్లా-హువ-లహుల్-అస్-మా ఉల్-
హుస్నా. 9. వ-హల్-అతాక-హదీసు-మూసా. 10. ఇజ్-
రఆ-నారన్-ఫఖాల-లి-అహ్-లిహిమ్-కుసూ-ఇన్నీ-ఆనస్-
తు-నారల్-లతల్లీ-ఆతీకుమ్-మిన్-హా-బి-ఖబ-సిన్-ఔ-
అజిదు-తలన్నారి-హుదా. 11. ఫలమ్మా-అతాహా-నూదియ-
యా మూసా. 12. ఇన్నీ-అన-రబ్బుక-ఫఖ్-లత్-నత్-లైక-
ఇన్నక-బిల్-వాదిల్-ముఖద్దసి-తువా.

قال الم ١٦ ٣١٣ طٰهٰ ٢٠

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَيَجْعَلُ لَهُمُ الرَّحْمٰنُ
وُدًّا ﴿٩٦﴾ فَإِنَّمَا يَسَّرْنٰهُ بِلِسَانِكَ لِتُبَشِّرَ بِهِ الْمُتَّقِينَ وَتُنْذِرَ
بِهِ قَوْمًا لُّدًّا ﴿٩٧﴾ وَكَمْ أَهْلَكْنَا قَبْلَهُمْ مِّنْ قَرْنٍ هَلْ تُحِسُّ
مِنْهُمْ مِّنْ أَحَدٍ أَوْ تَسْمَعُ لَهُمْ رِكْزًا ﴿٩٨﴾

سُورَةُ طٰهٰ مَكِّيَّةٌ وَهِيَ مِائَةٌ وَخَمْسٌ وَّثَلٰثُونَ آيَةً وَّثَمٰنُ رُكُوعَاتٍ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

طٰهٰ ﴿١﴾ مَا أَنْزَلْنَا عَلَيْكَ الْقُرْآنَ لِتَشْقٰى ﴿٢﴾ إِلَّا تَذْكِرَةً لِّمَنْ
يَّخْشٰى ﴿٣﴾ تَنْزِيلًا مِّمَّنْ خَلَقَ الْأَرْضَ وَالسَّمٰوٰتِ الْعُلٰى ﴿٤﴾
الرَّحْمٰنُ عَلَى الْعَرْشِ اسْتَوٰى ﴿٥﴾ لَهُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي
الْأَرْضِ وَمَا بَيْنَهُمَا وَمَا تَحْتَ الثَّرٰى ﴿٦﴾ وَإِنْ تَجْهَرْ بِالْقَوْلِ
فَإِنَّهُ يَعْلَمُ السِّرَّ وَأَخْفٰى ﴿٧﴾ اللّٰهُ لَا إِلٰهَ إِلَّا هُوَ لَهُ الْأَسْمَاءُ
الْحُسْنٰى ﴿٨﴾ وَهَلْ أَتٰىكَ حَدِيثُ مُوسٰى ﴿٩﴾ إِذْ رَأٰى نَارًا فَقَالَ
لِأَهْلِهِ امْكُثُوا إِنِّي آنَسْتُ نَارًا لَّعَلِّي آتِيكُمْ مِّنْهَا بِقَبَسٍ أَوْ
أَجِدُ عَلَى النَّارِ هُدًى ﴿١٠﴾ فَلَمَّا أَتٰىهَا نُودِيَ يٰمُوسٰى ﴿١١﴾ إِنِّي أَنَا
رَبُّكَ فَاخْلَعْ نَعْلَيْكَ إِنَّكَ بِالْوَادِ الْمُقَدَّسِ طُوًى ﴿١٢﴾

منزل ٤

96. నిశ్చయముగా నెవరు విశ్వసించి సత్కార్యములు చేసిరో దేవుడు వారికి ప్రేమ నొసంగును. 97. నీవు ఖురాను మూలమున భక్తులకు సంతోషవార్త వినిపించుటకును వివాదములాడు ప్రజలను భయపెట్టుటకును దానిని నీ భాషలో సులువుగా మేమే చేసితిమి. 98. వీరికి ముందు గడచిన అనేక సంఘములను నశింపజేసితిమి. నీవు వారిలో నెవ్వనినైనను చూచుచున్నావా! లేక వారి మెల్లని శబ్దమైన వినుచున్నావా!

సూరయే తాహా 20 మక్కీ 135 వాక్యములు

అమిత దయాళువును ప్రేమించువాడు నగు అల్లాః పేర.

1.తాహా. దీని వాస్తవమైన అర్థము సర్వజ్ఞుఁడగు దేవునకే యెఱుక. ఇది సూరాపేరు. కొందఱు ఓ మానవుఁడా! అని దీని అర్థము చేసి యున్నారు. 2. నీవు కష్టపడుటకై మేము ఖురానును నీకు పంపలేదు. 3. కాని దేవునికి భయపడునట్టి వానికి బోధనార్థము పంపితిమి. 4. భూమిని, ఎత్తైన ఆకాశములను, సృష్టించిన వానిచే ఖురాను పంపఁబడెను. 5. ఆ అమిత దయాళువు సింహాసనము నందాసీనుఁడాయెను. 6. అకాశముల లోను భూమిలోను ఆ రెంటి మధ్యలోను, పాతాళములోను ఉన్న సమస్తము ఆతనిదే. 7. నీవు గట్టిగ మాటలాడినచో (దేవునికి తెలియును). నిశ్చయముగ రహస్యమైన మాటయు మఱి దానికంటె నెక్కుడు రహస్యమైన మాటయు ఆతనికిఁ దెలియును. 8. అల్లాః దప్ప వేఱు పూజ్యుఁడు లేఁడు. ఆతని నామములు చాల మంచివి. 9. ఏమి మూసా విషయము నీకు తెలిసినదా! 10. ఆతఁడు అగ్ని చూచినపుడు తన యింటివారితో "మీరు వేచియుండుఁడు. నీకు అగ్గి కనఁబడినది. దాని నుండి మీవద్దకు కొఱివి తీసికొని వత్తును. లేదా అగ్నివద్ద దారిచూపు వానిని కనుఁగొందును" అని పలకెను. 11.12. ఆ పిదప ఆతఁడు అగ్ని వద్దకు రాఁగా ఓ మూసా! నేను నీ ప్రభువను. నీవు నీ చెప్పులను వదలుము. (ఎందుకన) నీవు పవిత్రమైన తువా అను మైదానములో నున్నావు.